## క్లుప్తంగా

### బీజేపీలో పలువురి చేరిక



ఇందల్వాయి: మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు బీజేపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బీజేపీలో చేరారు. వారికి ఎంపీ అర్వింద్ పార్టీ కండువాలను కప్పి, బీజేపీలోకి ఆహ్వానించారు. పద్మశాలి సంఘం రూరల్ అధ్యక్షుడు తన్నీరు వాసు, సర్పంచ్ భర్త భోజన్న, వార్డ్ మెంబర్ సాయిరెడ్డి, వీడీసీ చైర్మన్ రాజు, యువసేన యూత్ సభ్యులు, గంగపుత్ర యూత్, యాదవ సంఘ సభ్యులు ఉన్నారు.

### రూరల్‌లో ఎంతో అభివృద్ధి



నిజామాబాద్ రూరల్: సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో రూరల్ నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందని ఒలంపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి పేర్కొన్నారు.మండలంలోని కేశాపూర్ గ్రామంలో బుధవారం ఆయన మోటాడిరెడ్డి సంఘ నాయకులతో సమావేశం నిర్వహించారు.మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మళ్లీ బాజిరెడ్డిని గెలిపించుకుని రూరల్ మండలాలను మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దామన్నారు. గ్రామానికి తనవంతు సహాయ సహకారులు ఉంటాయని హామీ ఇచ్చారు. రెడ్డి సంఘ నాయకులు, బోర్గం సింగ్‌విండో చెర్మన్ నల్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఈగ నర్సరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చిటికెల శ్రీధర్‌రెడ్డి, ఎం భూమారెడ్డి, రాజారెడ్డి, అంజిరెడ్డి, రాజురెడ్డి, హన్మండ్లు, శివకుమార్, రంజిత్ పాల్గొన్నారు.

### ముదిరాజ్‌ల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి



సిరికొండ: ముదిరాజ్‌ల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, రాబోయే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రాగానే ముదిరాజులను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మారుస్తామని ముదిరాజ్ మహసభ రాష్ట్ర నాయకుడు ఇమ్మడి గోపి తెలిపారు. మండలంలోని తూంపల్లి గ్రామంలో బుధవారం ముదిరాజ్ మహసభ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలో ముదిరాజులు అధికంగా ఉన్నారని, అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజులంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ముదిరాజుల సంక్షేమం కోసం ఆలోచిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. మండలాధ్యక్షుడు కుందేళ్ల శ్రీనివాస్, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి నర్సింగ్, లక్ష్మణ్, వినోద్, నర్సయ్య, రాజన్న, రాజేందర్, లింగం, రజిని పాల్గొన్నారు.

### సమస్యలను పట్టించుకోని నేతలను ఓడించాలి




ఖలీల్‌వాడి: ప్రజా సమస్యలను పట్టించుకోని నేతలను రాబోయే ఎన్నికల్లో ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు పిలుపునిచ్చారు. నగరంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో బుధవారం కార్యకర్తల సభ్యుల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంపదతో ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరిస్తూ కార్పొరేట్ కంపెనీలకు లాభాలను తెచ్చే పద్ధతులను అవలంభిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇళ్ల స్థలాల హామీని మరిచిందని, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ రాములు, పెద్దిసూరి, సుజాత, కటారి రాములు, నర్సయ్య, కృష్ణ, అనసూయమ్మ, మునవర్, కళావతి ఉన్నారు.

### నామినేషన్ల ఉపసంహరణ

ఆర్మూర్: ఆర్మూర్ నియోజకవర్గం పరిధిలో మొత్తం 21 మంది అభ్యర్థులకుగాను 8మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల అధికారి వినోద్‌కుమార్ తెలిపారు. బొంత సాయన్న (ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ), రాజేశ్(ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్), స్వతంత్ర అభ్యర్థులు బ్యాగరి భూమన్న, చెంచుల అశోక్, సుద్దపల్లి సుధాకర్, ప్రశాంత్, రాజేష్ నారాయణపేట, గోర్త రాజేందర్ తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు వివరించారు. 13 మంది ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు.

భీమ్‌గల్: బాల్కొండ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి ఈర్ల సాయిబాబు తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో మొత్తం ఎనిమిది మంది ఎన్నికల బరిలో ఉన్నారని, నియోజకవర్గ రిటర్నింగ్ అధి కారిణి చిత్రా మిత్రా తెలిపారు.

# ప్రజా తెలంగాణను ఏర్పాటు చేసుకుందాం

- నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ
- నగరంలో పద్మశాలి సంఘ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ, కాంగ్రెస్ నేతలు ధర్మపురి సంజయ్, తాహెర్ బిన్ హందాన్

ఖలీల్‌వాడి: తెలంగాణలో దొరలపాలనకు చరమగీతం పలికి, ప్రజా తెలంగాణను ఏర్పాటు చేసుకుందామని అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ పిలుపునిచ్చారు. నగరంలోని మున్నూరుకాపు కల్యాణమండపంలో బుధవారం పద్మశాలి సంఘ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంలో చేనేత కార్మికలకు ఉరితాళ్లు మిగిలాయని అన్నారు. నేతన్నకు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని, ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందిన తర్వాత సమస్యలను పరిష్కారిస్తామని చెప్పారు. నేతలు మద్దతు ఇస్తే రాబోయ్యే కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవులు వస్తాయని దీనితో చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పద్మశాలీలకు ఐదు సీట్లు కేటాయిస్తామని మోసం చేసిందని, ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు, రత్నాకర్, తాహెర్ బిన్ హందాన్ తదితరులు ఉన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిక**

ఖలీల్‌వాడి: నగరంలోని మారుతినగర్‌లో బుధవారం పలువురు బీజేపీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి అర్బన్ అభ్యర్థి షబ్బీర్‌అలీ కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశవేణు, కాంగ్రెస్ నేత పంచరెడ్డి చరణ్, సంతోష్, సతీష్, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తా

- అర్బన్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా



ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు



రోడ్‌షోలో విజయ సంకేతం చూపుతున్న బిగాల

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిస్తే ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తానని అర్బన్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా తెలిపారు. నగరంలోని బోధన్ రోడ్డు ప్రాంతంలో బుధవారం రాత్రి ప్రచారంలో భాగంగా ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా బిగాల మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు చేయని పనులన్నీ తొమ్మిదేళ్లలో చేశానన్నారు. నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని, మరోసారి గెలిపిస్తే ప్రతి నిత్యం 24 గంటల పాటు మంచినీరు అందిస్తానని, అలాగే నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. రెడ్‌కో మాజీ చైర్మన్ అలీం, మాజీ డిప్యూటీ మేయర్ మీర్ మాజాజ్ అలీ, నవీద్ ఇక్బల్, అబ్దుల్ ఖుద్దుస్, కరీముద్దీ కమల్, ఫయాజ్, అమర్, ఇంతియాజ్ తదితరులున్నారు.

# పేదల అభ్యున్నతే బీజేపీ ధ్యేయం

- నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా



ధన్‌పాల్‌ను ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు



నగరంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేస్తున్న ధన్‌పాల్, బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: దేశంలోని పేదల అభ్యున్నతి కోసం బీజేపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పేర్కొన్నారు. నగరంలోని అంబేడ్కర్ కాలనీలో బుధవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కరపత్రాలు పంపిణీ చేసి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ధన్‌పాల్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా గెలిపించిన తర్వాత ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ట్రస్ట్ ద్వారా అనేక డివిజన్లలో సేవా కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అట్టడుగు ప్రజలకు అండగా నిలిచిందన్నారు. బీఆర్ఎస్ సర్కారు కేవలం కమీషన్లు, కబ్జాలు, దౌర్జన్యాలు, అవినీతి కోసమే పని చేస్తుందని ఎద్దేవాచేశారు. కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పడటం ఖాయమని, ప్రతిఒక్కరూ బీజేపీకి మద్దతుగా నిలిచి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు లక్ష్మీనారాయణ, కొండా ఆశన్న, సంగమేష్, శైలజ, గోపిడి స్రవంతిరెడ్డి, పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, గాలమణి పాల్గొన్నారు.

# తొమ్మిదిన్నరేళ్లలో అభివృద్ధి శూన్యం

**రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి**



ముదక్‌పల్లిలో భూపతిరెడ్డికి స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): తెలంగాణలో తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి శూన్యమని, ఆ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సిర్‌పూర్, నర్సింగ్‌పల్లి, ముదక్‌పల్లి, రామేశ్వర్‌పూర్ తాండ, కాల్‌పోల్, అమ్రాబాద్, ఎల్లమ్మకుంట, మంచిప్పలో బుధవారం ఆయన కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామగ్రామానా గిరిజనులు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. గిరిజన మహిళలు నృత్యం చేశారు. అనంతరం భూపతిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. స్థానిక ఎమ్మెల్యే అండ చూసుకుని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు గుట్టలను మింగేస్తున్నారని, నర్సింగ్‌పల్లి, సిర్‌పూర్ గుట్టలు మాయమయ్యాయని విమర్శించారు. మంచిప్ప రిజర్వాయర్ పనులు పాత డిజైన్ ప్రకారం చేపడతామని, కేవలం కమీషన్ల కోసం రీడిజైన్ చేశారని, నియోజకవర్గంలో ఒక్క ఎకరా కూడా ఎండిపోకుండా సాగునీరు అందిస్తామని హామీనిచ్చారు. కాంగ్రెస్ అంటేనే నమ్మకం, విశ్వాసమని, కావున చేతిగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు నగేష్‌రెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, కిసాన్ ఖేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, ఇమ్మడి గోపి, సాయిరెడ్డి, అనిత ప్రతాప్‌సింగ్, బొడ్డు రఘు, కేతడి నారాయణ, మహమూద్, శ్రీనివాస్‌రెడ్డి, నరహరి, సాయిలు, ముత్యంరెడ్డి, వెంకట్రాం, సురేష్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిక..**

జక్రాన్‌పల్లి: మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన యువకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. లక్ష్మాపూర్ బీఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు రొయ్యల నరేష్, భూపతిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. మునిపల్లి సర్పంచ్ సాయరెడ్డి, సాయన్న, సంతోష్‌నాయక్, ముత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తం

**26న సామూహిక సత్యనారాయణ వ్రతాలు**

డిచ్‌పల్లి: మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలో గల శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో ఈనెల 26న సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల భక్తులు ఈ నెల 22వ తేదీ లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. సత్యనారాయణ వ్రతానికి వచ్చే వారితో పాటు వాళ్ళ బంధువులకు కూడా భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్తీక పౌర్ణమి ఆదివారం సాయంత్రం స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు.

**వృద్ధులకు దుప్పట్ల పంపిణీ**



మోపాల్: మోపాల్‌తోపాటు జిల్లా కేంద్రంలోని వృద్ధులు, యాచకులకు 170 దుప్పట్లు బుధవారం మండలకేంద్రానికి చెందిన పెద్దోళ్ల అశ్విత వినోద్ రెడ్డి పంపిణీ చేశారు. చలికాలం దృష్ట్యా పేదలకు తనవంతు సాయంగా దుప్పట్లు పంపిణీ చేశామని వారు తెలిపారు. ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అంగలి నవీన్‌రెడ్డి, ద్యాప రవికుమార్, సాగర్, వంశీరెడ్డి, సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

**అలరించిన ఫ్రెషర్స్ పార్టీ**



ఖలీల్‌వాడి: నగరంలోని ఎస్‌వీ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ అంబోజి హరిప్రసాద్ హాజరై, మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కళాశాల ఉత్తమ విద్యార్థిని నవిత గోల్డ్‌మెడల్ సాధించడంతో సన్మానం చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శ్రీనివాస్, సాధిక్, రమేష్, రాజేశ్వర్, బార్గవి, శ్రీలత, పద్మ, శిరిష, సంధ్య, దివ్య, స్వప్న, మౌనిక తదితరులు ఉన్నారు.

**రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక**



ఖలీల్‌వాడి: ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఖోఖో పోటీల్లో కంజర గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ నవీన్ బుధవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 15న తూప్రాన్‌లో నిర్వహించబోయే పోటీల్లో పాల్గొంటారన్నారు. అలాగే రాష్ట్రస్థాయి కల్చరల్ పోటీలకు భానువర్షిత్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆర్‌సీవో సత్యనాథ్‌రెడ్డి, డిప్యూటీ వార్డెన్, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

**నేడు రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం**

ధర్పల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతి రెడ్డి ప్రచారం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రామడుగు, కేసారం, మైలారం, రేకులపల్లి, దుబ్బాక, డీబీతండా, గుడితండా, మరియాతండా, గోవింద్‌పల్లిలో ఆయన ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన తెలిపారు.

**పేకాట స్థావరాలపై దాడి**

నిజామాబాద్‌రూరల్: రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, కాలనీలలో దీపావళి సందర్భంగా పేకాట ఆడుతున్న స్థావరాలపై గత మూడురోజులుగా దాడులు జరిపి 7 కేసులు నమోదు చేసినట్లు ఎస్సై మహేష్, సిబ్బంది బుధవారం తెలిపారు. మొత్తం 7 కేసులలో 25మంది పట్టుకొని వారి నుంచి రూ.83,180 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడ్డవారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

**గురుకుల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి**

డిచ్‌పల్లి: పిల్లలకు కుళ్లిన కూరగాయలతో భోజనం పెడుతున్న సుద్దపల్లి గురుకుల బాలికల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్మారం(బి) గ్రామంలోని రీజనల్ కోఆర్డినేటర్ (ఆర్‌సీవో) కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, ఆర్‌సీవోకు వినతిపత్రం అందజేశారు. రాజేశ్వర్ మాట్లాడుతూ.. అధికారులు విచారణ జరిపి ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. నాయకులు శివసాయి, రవీందర్, అక్షయ్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

### బాజిరెడ్డికి మద్దతుగా తీర్మానం




మోపాల్: మండలంలోని కులాస్‌పూర్ గ్రామంలోని మేరు కుల సోదరులు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు. ఈమేరకు తీర్మాన పత్రాన్ని వారు బుధవారం బహుజన నాయకులకు అందజేశారు. సర్పంచ్ మమతా సాయిరెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షుడు రహీం, మోహన్, నరాల సుధాకర్, మధుసూదన్, బోజరెడ్డి, ఒడ్డెన్న యాదవ్, ధర్మనం దేవేందర్, శ్రీహరి నాయక్, బాడ్సి లింగం, మోగ్లి ముదిరాజ్, సంజీవ్ నాయి, చంద్రకాంత్ మేరు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి, స్టేషన్ తండా, సిర్నాపల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ప్రచారం చేశారు. రూరల్ నియోజకవర్గంలో బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. సర్పంచ్ విజయలక్ష్మారెడ్డి, వైస్ఎంపీపీ అంజయ్య, శ్రీనివాస్ ఉన్నారు.



నిజామాబాద్ రూరల్: మండలంలోని సారంగాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు అక్బర్ నవాజుద్దీన్, పార్టీ నేతలు రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.

### 18న నాటక రంగ చరిత్రపై ఉపన్యాసం

నిజామాబాద్ సిటీ: ఇతిహాస సంకలన సమితి ఇందూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెలా 18న ఇందూరు నాటక రంగ చరిత్ర అనే అంశంపై ఉపన్యాస కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. బుధవారం సంస్థ కార్యాలయంలో తెయూ ప్రొఫెసర్ చందుపట్ల ఆంజనేయులు అధ్యక్షతన ప్రతినిధులతో సమావేశం జరిగింది. 18న శనివారం సాయంత్రం 6 గంటలకు బస్టాండ్ పక్కన గల హరిచరణ్ మార్వాడి విద్యాలయంలో ఇందూరు నాటక రంగం– నాటక రంగ చరిత్ర అనే అంశం మీద విశేష పరిశోధన చేసి డాక్టరేట్ పొందిన బాదర వేణి నాగరాజు మాట్లాడుతారని తెలిపారు. కందుకూర్తి ఆనంద్, మోహన్ దాస్, ఋషి పాల్గొన్నారు.

**బంగారం ధరలు (10గ్రాములు)**

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 61,700 | వెండి (కిలో) | 75,000 |
| 22 క్యారెట్స్ | 56,887 | - నిజామాబాద్ బిజినెస్ | |

**మాంసం ధరలు (రూ.)**

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు | డ్రెస్స్‌డ్ | 180 |
| | (కిలోకు) | లైవ్ | 160 |
| స్కిన్‌లెస్ | 240 | మటన్ | 750 |

**కూరగాయల ధరలు (రూ.)**

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 15 | 30 | గాజరుగడ్డ | 40 | 60 |
| బెండకాయ | 20 | 40 | పచ్చిమిర్చి | 40 | 60 |
| బీరకాయ | 30 | 50 | దోసకాయ | 15 | 30 |
| దొండకాయ | 15 | 30 | ఆలుగడ్డ | 18 | 30 |
| బీర్నీసుకాయ | 50 | 70 | గోబిగడ్డ | 10 | 20 |
| కాకరకాయ | 30 | 60 | గోబిపువ్వు | 30 | 50 |
| వంకాయ | 15 | 30 | బీట్‌రూట్ | 30 | 60 |
| పాలకూర | 20 | 40 | కరివేపాకు | 40 | 60 |
| మెంతికూర | 40 | 60 | చామగడ్డ | 40 | 60 |
| కొత్తిమీర | 30 | 50 | గోరుచిక్కుడు | 40 | 60 |
| పుదీనా | 50 | 70 | చిక్కుడుకాయ | 50 | 70 |
| క్యాప్సికం | 40 | 60 | | | |

- సుభాష్‌నగర్

**వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్**



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

- స్క్రీన్-1 టైగర్-3(హిందీ)-10.30,1.30, 4.30,7.30,10.30
- స్క్రీన్-2 మా ఊరి పొలిమేర-2(తెలుగు)- 10.40, 4.45,7.30; జపాన్(తెలుగు)-1.15; కోడాకోలా(తెలుగు)- 10.30
- స్క్రీన్-3 జపాన్(తెలుగు)-10.20,7.30; జిగర్ తండా-1.20,10.30; టైగర్-3(హిందీ)-4.30

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

- స్క్రీన్-1 ద మార్వెల్స్(తెలుగు)-10.10; ద మార్వెల్స్(ఇంగ్లీష్)- 10.50; జపాన్(తెలుగు)-12.45 7.30; టైగర్-3(హిందీ)-4.05
- స్క్రీన్-2 టైగర్-3(హిందీ)-10.00,1.25,7.25, 10.50 - ది మార్వెల్స్(ఇంగ్లీష్)-4.50
- స్క్రీన్-3 టైగర్-3(తెలుగు)-10.15; జిగర్‌తండ(తెలుగు)-1.40,10.40; దీపావళి(తెలుగు)-5.15; కోడా కోలా(తెలుగు)-8.00
- స్క్రీన్-4 మా ఊరి పొలిమేర(తెలుగు)-10.35, 1.25,7.40,10.30; టైగర్-3(తెలుగు)-4.15 10.30

| | |
|---|---|
| దేవి | జపాన్(తెలుగు) |
| నటరాజ్ | టైగర్-3(హిందీ) |
| లలితామహల్ | భగవంత్ కేసరి(తెలుగు) |
| విజయ్ | జిగర్ తండ(తెలుగు) |

### పాఠశాల తనిఖీ

డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను డీఈవో దుర్గా ప్రసాద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయు ల బోధన, విద్యార్థుల ప్రగతి, హాజరుతోపాటు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న నూత్‌పల్లి గ్రామానికి చెందిన ఆకాంక్షకు ఇటీవల గుండె ఆపరేషన్ కాగా, తోటి విద్యార్థులు సేకరించిన రూ.1,35,600 విరాళాన్ని ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో దుర్గా ప్రసాద్

### ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

బాల్కొండ: రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మెండోరా మండల సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌వోలతో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఓటరు స్లిప్పులు పంపిణీ, పోస్టల్ బ్యాలెట్ పత్రాలపై అవగా హన కల్పించారు. ప్రతి ఓటరుకు ఓటింగ్ స్లి ప్పు అందాలన్నారు. సమావేశంలో సెక్టర్ అధికారులు రాజేశ్వర్, సాయాగౌడ్ పాల్గొన్నారు.